## క్లుప్తంగా

### బధిర విద్యార్థిని చదువుకు సర్కారు సాయం



చెక్కు అందిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**సిరిసిల్ల:** బధిర విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి సర్కారు సాయం మంజూరు చేసింది. ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించింది. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన దోమకొండ లహరి కరీంనగర్ బధిరుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక స్తోమత లేక ఇంటి వద్దే ఉంటుంది. లహరి దీనస్థితి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా దృష్టికి వచ్చింది. విద్యార్థిని వివరాలు సేకరించి ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించేలా సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపించారు. కలెక్టర్ చొరవతో ప్రభుత్వం రూ.లక్షా 40 వేల ఆర్థికసాయాన్ని సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేసింది. మంగళవారం కలెక్టరేట్‌లో లహరికి కలెక్టర్ చెక్కు అందించారు. ఉన్నత విద్య అభ్యసించి అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థికసాయం అందించిన ప్రభుత్వానికి, చొరవ చూపిన కలెక్టర్‌కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

### అరుదైన శ్రీరాముడి నాణేలు



**సిరిసిల్లటౌన్:** జిల్లాకేంద్రంలోని గోపాల్‌నగర్‌కు చెందిన కొత్వాల సాయిరాం పురాతన నాణేలను సేకరించే అలవాటుంది. ఈ క్రమంలోనే శ్రీరామదాసు కాలం నాటి శ్రీరాముడి నాణేలను సేకరించారు. ఆయన వద్ద నలభై ఏళ్ల క్రితమే సాయిరాం వీటిని సేకరించారు. అయోధ్య రామమందిరం నిర్మాణం, ప్రాణప్రతిష్ఠ ఏడాది గడిచిన సందర్భంగా ఆయన వద్ద ఉన్న నాణేలను మంగళవారం స్థానికులు వీక్షించారు.

### నేతన్నలకు అండగా కాంగ్రెస్ సర్కారు

**సిరిసిల్లటౌన్:** నేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కామిని వనిత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా యూనిఫామ్ చీరల ఆర్డర్‌ను అందించడం వస్త్ర పరిశ్రమకు శుభపరిణామమన్నారు. నేతన్నలకు ఆర్డర్ ఇచ్చి ఆదుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



మైథిలి

**ఇల్లంతకుంట:** రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల క్రికెట్ పోటీలకు మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని గొడుగు మైథిలి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మంగళవారం తెలిపారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఉమ్మడి జిల్లా క్రికెట్‌స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఖమ్మంలో ఈనెల 22నుంచి 24 వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికల క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్ర శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ మొగిలి

**ముస్తాబాద్:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. తుర్కపల్లిలో మీకోసం పోలీస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ యువత సోషల్ మీడియాను విపరీతంగా వాడుతున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై నజర్ ఉంటుందన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు ఎస్సై గణేశ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**గంభీరావుపేట:** మండలంలోని గజసింగవరంలో పోలీసులు మంగళవారం రాత్రి మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై శ్రీకాంత్ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్స్, నేరాలు, దొంగతనాలు వంటి అంశాలపై వివరించారు.



### ముక్కు మూసుకునుడే..

**రుద్రంగి:** మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి పక్కనే ఉన్న గుంతలో నీరు నిలిచింది. దీంతో బస్టాండ్ పరిసర ప్రాంతాలు కంపుకొడుతున్నాయి. బస్టాండ్‌లో వ్యాపార సముదాయాలు ఉండడంతో దుర్వాసనకు వ్యాపారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే గుంతలో నిలిచిన నీటిని తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.



### రోడ్డుపైనే మురుగు

**కోనరావుపేట:** మండలంలోని నిజామాబాద్‌లో పారిశుధ్య సమస్య తలెత్తుంతోంది. గ్రామం నుంచి చెరువుకు వెళ్లే రోడ్డుపై ఇళ్లలోని మురుగునీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తుంది. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. మామిడిపల్లి, కనగర్తి, సుద్దాల, మంగళ్లపల్లి, పల్లిమక్త ప్రజలు ఈ దారిగుండానే కోనరావుపేటకు వెళ్తుంటారు. ప్రధానరోడ్డు కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు చర్యలుతీసుకోవాలని కోరుతున్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



వేములవాడరూరల్: మాట్లాడుతున్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్



బోయినపల్లి: విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై పృథ్వీధర్





ఎల్లారెడ్డిపేట: అవగాహన కల్పిస్తున్న ఎస్సై రమాకాంత్

**వేములవాడరూరల్:** మైనర్ విద్యార్థులు వాహనాలు నడపవద్దని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలంలోని చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాయతీ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్సై మారుతి, ఎంఈవో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

**కోనరావుపేట:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై కే. ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఎస్సై రాహుల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, అధ్యాపకులు భూమేశ్, సుధాకర్, అశోక్‌కుమార్, వేణు, కనకయ్య, ఝాన్సీలక్ష్మి, ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇల్లంతకుంట:** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

**బోయినపల్లి:** విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మండలంలోని కొదురుపాక హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ వారికి వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి తదితరులు ఉన్నారు.

**ఎల్లారెడ్డిపేట:** మండల ప్రజలు, యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమాకాంత్ కోరారు. 'ఖాకీ కిడ్స్'కార్యక్రమంలో భాగంగా దుమాల ప్రభుత్వ పాఠశాల, మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తంగళ్లపల్లి:** విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై రామ్మోహన్ అన్నారు. మండలకేంద్రంలోని సరస్వతి శుభోదయం స్కూల్‌లో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రతా థీమ్ కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవిలత రెడ్డి, ఇన్‌చార్జి పద్మశ్రీ, టీచర్లు సరిత, కవిత, వాణి, కీర్తన, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ప్రతిభా పరీక్ష



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో జగన్మోహన్‌రెడ్డి

**సిరిసిల్లకల్చరల్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంగ్లిష్ ఒలింపియాడ్, ఉపన్యాస ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఎంఈవో దూస రఘుపతి ప్రశ్న పత్రాలను ఆవిష్కరించిన అనంతరం గీతానగర్ జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో 8,9వ తరగతి విద్యార్థులకు రెండు విభాగాల్లో పరీక్ష నిర్వహించారు. గతంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన కేజీబీవీ, మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పరీక్షకు హాజరయ్యారు. ఫలితాల విడుదల తర్వాత ప్రతిభావంతులైన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బొల్లం జగన్మోహన్‌రెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. అసోసియేషన్ ప్రతినిధులు చేరాల తిరుపతి, హెచ్ఎం అర్చనా మంజులారాణి, సదానందం, మీనాక్షి, గణేశ్, ఎం. రహీమ్, బి. వసంత్, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

### బడిబయట పిల్లల గుర్తింపు

**సిరిసిల్లటౌన్:** బడీడు పిల్లలందరూ చదుకోవాలన్న లక్ష్యంతో చేపట్టిన ఓఎస్సీ సర్వేలో భాగంగా మంగళవారం జిల్లాకేంద్రంలో పనికి వెళ్తున్న బాలుడిని అధికారులు గుర్తించారు. రిసోర్స్ పర్సన్ ఇప్పపూల దేవేందర్ సర్వేలో భాగంగా పద్మనగర్‌లో ఓ బాలుడు షాపులో పనిచేస్తుండగా గుర్తించారు. విద్యార్థి కుటుంబ పరిస్థితి నేపథ్యంలో పనికి కుదిరినట్లు తెలుసుకున్నారు. వెంటనే విద్యార్థి, తల్లికి కౌన్సెలింగ్ ఇచ్చి పాఠశాలలో జాయిన్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీరాజం, ఉపాధ్యాయులు శ్రీకాంత్ తదితరులున్నారు.

### పిల్లలను బడికి పంపించాలి



**ముస్తాబాద్:** బడి బయటి పిల్లలను బడికి పంపించాలని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పెద్దమ్మ కాలనీలో బడి మానేసిన పిల్లల తల్లిదండ్రులతో మంగళవారం సమావేశమయ్యారు. ఎంఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పుస్తకాలు, ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఎం ప్రభాకర్ రెడ్డి, సీఆర్పీ పర్శరాములు, రాజేందర్ తదితరులున్నారు.

### అసిస్టెంట్ కమాండర్‌కు ఘనస్వాగతం

**సిరిసిల్లటౌన్:** భారత సాయుధ బలగాల్లో సహస్ర సీమా విభాగంలో అసిస్టెంట్ కమాండర్ స్థాయి హోదా ఉద్యోగం పొంది, శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఆఫీసర్‌కు పురిటిగడ్డపై ఘనస్వాగతం లభించింది. ఉద్యోగం పొంది మొదటిసారి సొంత గ్రామం సిరిసిల్ల మున్సిపాలిటీ పదో వార్డు పరిధిలోని ముష్టిపల్లికి వచ్చిన కొమిరి ప్రదీప్ గౌడ్‌ను స్థానికులు గౌరవ స్వాగతం పలికారు. కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్ తదితరులున్నారు.

### కోనరావుపేటలో 'పోలీస్ అక్క'

**కోనరావుపేట:** మండలకేంద్రంలోని వాసవి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో మంగళవారం పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలున్నా 8712656425 నంబర్‌లో సంప్రదించాలన్నారు. విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రుద్రంగి కేజీబీవీలో..



అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

**రుద్రంగి:** మండలకేంద్రంలోని కేజీబీవీలో పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్‌పై ఏఎస్సై కన్నీరాం ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేజీబీవీ అధ్యాపకబృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**వేములవాడఅర్బన్:** పట్టణంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్‌ను ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. కోరుట్లలో ఈ నెల 30, 31న జరిగే రాష్ట్ర మహాసభలకు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవరాజు, గాజుల పోశెట్టి, గంగవ్వ, పుష్పలత తదితరులున్నారు.

### కార్యవర్గం ఎన్నిక

**ఎల్లారెడ్డిపేట:** మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ వ్యవస్థాపకుడు, గౌరవాధ్యక్షుడు కట్టెల బాలయ్య అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా భోగ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా రేండ్ల దేవయ్య, కోశాధికారిగా బాధ దేవానందం, రైటర్‌గా పర్శరాములు, కార్యవర్గ సభ్యులుగా హనుమ రవీందర్, ఉసి సునీల్, నవాజ్, తుపాకుల ప్రవీణ్, పెరుమాండ్ల సతీశ్, రామిండ్ల దేవానందం, ఆరేటి రాజశేఖర్, సాయిరెడ్డి, జెల్ల శ్రీనివాస్, దేవరాజు, వేణు, రమేశ్, పర్శరాములు, బాల నర్సయ్యను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను సన్మానించారు.

● సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

**తంగళ్లపల్లి:** మండలంలోని ఇందిరమ్మకాలనీలో మంగళవారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (బోటు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమన్నారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

● మహాసభలకు తరలిరావాలి

**వేములవాడఅర్బన్:** సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతాయని, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముక్తికంత అశోక్, మల్లారపు ప్రశాంత్ కోరారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని కార్యాలయంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు నగేశ్, సాయిభరత్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

**వీర్నపల్లి:** సీపీఎం రాష్ట్ర నాలుగోమహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని 25న సంగారెడ్డిలో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గుంటుకు నరేందర్, రాజేల్లయ్య, మనోజ్, సీపీఐ నాయకులు అంజయ్య, దేవయ్య కార్మిక సంఘం నాయకులు వెంకటి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

● కేంద్ర మంత్రిని కలిసిన పద్మశాలీ సంఘం నాయకులు

**తంగళ్లపల్లి:** మండలంలోని ఇందిరమ్మకాలనీ పద్మశాలీ సంఘం నాయకులు మంగళవారం కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిశారు. గ్రామంలో కల్యాణ మండపం నిర్మించాలని, కమిటీహాల్‌కు బోరు, కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించి నిధులు మంజూరు చేయాలన్నారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అలువాల గణేశ్, ప్రధాన కార్యదర్శి సాదుల భాస్కర్, నాయకులు మోర అజయ్ తదితరులున్నారు.

● 'స్థానిక' ఎన్నికల్లో ఓట్లకోసమే గ్రామసభలు


**ఇల్లంతకుంట :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తుందని జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందనే ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులని మభ్యపెడుతుందన్నారు. అర్హులైన అందరికీ పథకాలు వర్తింపజేయాలని లేకపోతే ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.

● బూత్ కమిటీల ఎన్నిక

**కోనరావుపేట:** మండలం నిజామాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ తెలిపారు. 242 బూత్ అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, 243 బూత్ అధ్యక్షుడిగా నాగుల మల్లేశం, 244 బూత్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి విజయ్‌ను ఎన్నుకున్నామన్నారు. జిల్లా గౌడ సెల్ అధ్యక్షుడు ముష్టం శ్రీనివాస్ గౌడ్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి దుర్గం తిరుపతి గౌడ్, నందగిరి నారాయణ, దుర్గం సాయిబు, ముష్టం నందయ్య, పాలకుర్తి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● ఇసుక ట్రాక్టర్ సీజ్

**తంగళ్లపల్లి:** వేణుగోపాలపూర్ శివారు నుంచి సోమవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పోలీసులను చూసి ఇసుక తరలిస్తున్నవారు ట్రాక్టర్‌ను వదిలి పారిపోయారని, కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.



సిరిసిల్ల: జిల్లాలోని తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్–వేణుగోపాల్‌పూర్ గ్రామాల మధ్య తారు రోడ్డు చెదిరి మట్టి రోడ్డు గుంతలమయంగా మారింది. వాహనాదారులు ఆ రోడ్డుపై ప్రయాణించేందుకు ఇబ్బంది పడుతున్నారు. కనీసం మరమ్మతు చేయకుండా ఆ రోడ్డును వదిలేశారు. ఫలితంగా తారు రోడ్డు పోయి.. మట్టి రోడ్డు అధ్వానంగా ఉంది. పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలోని ఈ రోడ్డుకు ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

– జూపల్లి నాగేందర్‌రావు, వేణుగోపాల్‌పూర్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : మహేశ్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సెల్ నంబర్ : 75699 99898

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

### ప్రజాపాలన గ్రామసభలు

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరిగాయి. అధికారులు దరఖాస్తు దారుల వివరాలను చదివి వినిపించారు. అక్కడక్కడ అధికారులను నిలదీశారు. ఆరుగ్యారంటీలకు దరఖాస్తు చేసుకుంటే జాబితాలో పేరు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత లేని వారి పేర్లు జాబితాలో వచ్చాయని కొందరు అధికారులతో వాగ్వాదానికి దిగడంతో గందరగోళం నెలకొంది. పేరు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. కొన్నిచోట్ల మాత్రమే గ్రామసభలు ప్రశాంతంగా సాగాయి.

– సాక్షి నెట్‌వర్క్



వేములవాడఅర్బన్: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మహేశ్ కుమార్



ముస్తాబాద్: చీకోడు గ్రామసభలో మాట్లాడుతున్న బాల్‌రెడ్డి



వేములవాడరూరల్: తుర్కాషినగర్‌లో..



కోనరావుపేట: అజ్మీరాతండాలో ప్రత్యేకాధికారి లేకుండానే కొనసాగుతున్న గ్రామసభ

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ఎల్లారెడ్డిపేట: మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రజిత

**ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ముస్తాబాద్/వీర్నపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వంద శాతం పూర్తి చేయాలని, సర్కార్ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి రజిత అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ కార్యక్రమాలపై సెంటర్ల వారీగా రివ్యూ చేసి అన్ని ప్రోగ్రాంల టార్గెట్ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట, ముస్తాబాద్ మండలం పోతుగల్‌లో నిర్మిస్తున్న నూతన భవన పనులను పరిశీలించారు. పనులు పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో పీహెచ్‌సీ కోసం అద్దె భవనాన్ని పరిశీలించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వేణుగోపాల్, డీపీవో రాజేందర్, డీడీఎం కార్తీక్, వైద్యాధికారులు, సిబ్బంది సారియా అంజూమ్, వేణుగోపాల్‌రెడ్డి, హఫీజా, రజనీ, గీతాంజలి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 'పదేళ్లలో అక్రమంగా పట్టాలు'



**తంగళ్లపల్లి:** బీఆర్ఎస్ నాయకులు పదేళ్లలో రైతుబంధు కోసం అక్రమంగా ప్రభుత్వ భూములు పట్టాలు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు దేశాయిపల్లెలో ప్రజాధనాన్ని దోపిడీ చేశారని, 150 ఎకరాల్లో పట్టాలుపొంది చెట్లు పుట్టలకు సైతం రైతుబంధు పొందారన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన రైతులకు రైతుబంధు, రైతు బీమా అందుతుందన్నారు. పెద్దూరుకు చెందిన బాలరాజు, దేవయ్యపై కక్షపూరితంగా కేసులు పెట్టారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వారిలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కూడా ఉన్నారన్నారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డికి సంబంధం ఉందనడం సిగ్గుచేటన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, అరెపల్లి బాలు, చెన్నమనేని ప్రశాంత్, జూపల్లి రాజేశ్వర్ రావు, గుగ్గిళ్ల భరత్ గౌడ్, మిరాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బడి పిల్లలా.. బాల కార్మికులా..?



బడి బయట ఉన్న పిల్లల్ని బడిలో చేర్పించే ఆపరేషన్ ముస్కాన్ జరుగుతున్న తరుణం లో పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయించారు. జిల్లా కేంద్రంలోని శివానగర్ కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్‌లో అటెండర్, స్కావెంజర్లు ఉన్నప్పటికీ ప్రధానోపాధ్యాయుడు మోతిలాల్ దగ్గరుండి మరీ ఆఫీస్ రూమ్‌ను పిల్లలతో శుభ్రం చేయించినట్లు సమాచారం.

**పాఠశాలలో ఖాకీ కిడ్స్**

**ఇల్లంతకుంట:** మండలకేంద్రంలోని శ్రీవాణిలో మంగళవారం ఖాకీ కిడ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల , ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.